క్లుప్తంగా

నేడు మూడు గ్రామాల్లో కావటి పర్యటన

నాదెండ్ల: చిలకలూరిపేట వైఎస్సార్ సీపీ అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు శుక్రవారం నాదెండ్ల మండలంలోని మూడు గ్రామాల్లో పర్యటించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి చెప్పారు. సాయంత్రం 5 గంటలకు ఎండుగుంపాలెం, 7.30 గంటలకు రాజుగారిపాలెం, 9 గంటలకు బుక్కాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు.

ముగిసిన నామినేషన్ల పర్వం

వినుకొండ(నూజెండ్ల): సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఘట్టం గురువారంతో ముగిసింది. వినుకొండ -99 నియోజకవర్గం నుంచి 24 మంది అభ్యర్థులు 39 సెట్ల నామినేసన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి వరదా సుబ్బారావు తెలిపారు. వారిలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు, టీడీపీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు ఒక్కొక్కరు 4 సెట్ల నామినేషన్లు వేశారు. 9మంది స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు ఆయన తెలిపారు.

నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

నాదెండ్ల: ఈ నెల 27న పాలిసెట్ ఎంట్రెన్స్ పరీక్షలకు ఆరు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు చిలకలూరిపేట పాలిటెక్నిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.డేవిడ్‌రాజు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం సీఆర్ కళాశాలను సందర్శించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ జరిగే పరీక్షకు ఆరు కేంద్రాల్లో 2049 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు చెప్పారు. గణపవరం చుండి రంగనాయకులు డిగ్రీ కళాశాలలో 400, ఏఎంజీ జూనియర్ కళాశాలలో 400, శారదా ఉన్నత పాఠశాలలో 350, ఛార్లెస్ కాన్వెంట్‌లో 350, జీఆర్ జూనియర్ కాలేజ్‌లో 286, మోడరన్ గ్రీన్‌వ్యాలీలో 263 మంది పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఆన్‌లైన్‌లో హాల్‌టిక్కెట్ డౌన్‌లోడ్ చేసుకుని రావాలని సూచించారు. ఉదయం 9.45 గంటలకే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించటం జరుగుతుందన్నారు. 11 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదని స్పష్టం చేశారు.

అఖండ మెజార్టీతో గెలిపించండి



శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టరు పాలుబోయిన అనిల్ కుమార్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని పోటూర్లు గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కుటుంబ సభ్యులు విస్తృత స్థాయిలో ప్రచారం గురువారం నిర్వహించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో అందజేశారు. ఇరువురినీ అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోపూరి జ్యోతి, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, బొల్లా స్వప్న, మణికుమారి, గంగాధర్, మండల కన్వీనర్ భీమని అంకారావు, అబ్బూరి లక్ష్మీనారాయణ, తూమాటి రవి, అయ్యన్న పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

యడ్లపాడు: బాలిక అదృశ్యంపై యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేసవి సెలవుల నిమిత్తం తాడేపల్లికి చెందిన బాలిక (17) మండలంలోని బోయపాలెం గ్రామంలోని బంధువుల ఇంటికి ఇటీవల వచ్చింది. ఈనెల 18వ తేదీన బాలిక కనిపించకుండా పోవడంతో బాలిక కుటుంబ సభ్యులు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ జె.శామ్యూల్ రాజీవ్‌కుమార్ కేసు నమోదు చేశారు.

వాహనం ఢీకొని యువకుడు మృతి

యడ్లపాడు: గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృత్యువాత పడిన సంఘటన 16వ నంబర్ జాతీయ రహదారిపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యడ్లపాడు హైవే పక్కనే ఉన్న ఆయిల్ మిల్లు సమీపంలో బుధవారం రాత్రి ఓ యువకుడు రహదారి దాటుతుండగా గుంటూరు వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొంది. వాహనం వేగంగా ఢీకొనడంతో యువకుడు సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. అదే సమయంలో హైవేపై పలు వాహనాలు రావడం, మృతునిపై నుంచి వెళ్లడంతో అనావాళ్లు సైతం గుర్తు పట్టలేని విధంగా యువకుడి తల, మొండం పూర్తిగా ఛిద్రమయ్యాయి. యువకుడికి సుమారు 35 ఏళ్ల వయస్సు ఉండొచ్చని, నీలిరంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. ఆచూకీ తెలిసిన వారు యడ్లపాడు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

రెండురోజులపాటు రైల్వే గేటు మూసివేత

నాదెండ్ల: సాతులూరు వద్ద ఉన్న రైల్వే గేటును అధికారులు ఈనెల 26, 27 తేదీల్లో మూసి వేయనున్నట్లు నల్లపాడు రైల్వే సీనియర్ ఇంజనీర్ నాదెండ్ల తహసీల్దార్ కార్యాలయానికి సమాచారమిచ్చారు. మరమ్మతుల్లో భాగంగా గేటును రెండురోజుల పాటూ తాత్కాలికంగా మూసి వేయనున్నందున ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

మా ఆర్టీసీ.. 'బంగారం'!



వినుకొండ(నూజెండ్ల): విజయవాడ నుంచి వినుకొండకు వస్తున్న ఆర్టీసీ బస్సు నరసరావుపేటలో ఆగిన ఉన్న తరుణంలో ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామానికి చెందిన సుజాత కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లింది. విషయాన్ని గమనించని డ్రైవర్ బస్సును వినుకొండకు తీసుకొచ్చారు. వెంటనే సదరు ప్రయాణీకురాలు నరసరావుపేట కంట్రోల్ పాయింట్‌ను ఆశ్రయించి సదరు బస్ కండక్టర్‌కి ఫోన్ ద్వారా విషయాన్ని తెలియజేశారు. ప్రయాణీకురాలు వినుకొండకు రాగా డిపో టీఐ-2 ఎం. సుగుణ వారి సమక్షంలో బాగు, అందులో ఉన్న రూ.10 లక్షల విలువైన ఆభరణాలను ఆమెకు అప్పగించారు. తన ఆభరణాలు దొరకడంతో ధన్యవాదాలు తెలిపింది.

అనుకున్నదొకటి.. అయ్యిందొకటి..!



ఈపూరు : చెత్తకు పెట్టిన నిప్పు గడ్డివాములకు అంటుకుని దగ్ధమైన సంఘటన మండలంలోని కొండ్రముట్లలో గురువారం జరిగింది. గ్రామంలో ఇళ్ల మధ్యలో ఉన్న చెత్తను పోగు చేసి తగలబెట్టడంతో ఆ నిప్పు అంటుకొని గ్రామానికి చెందిన కొణతం పిచ్చిరెడ్డికి చెందిన మూడున్నర ఎకరాల గడ్డివాము, నలబోలు సాగర్‌కు చెందిన ఎకరం గడ్డివాము, జయరాజు, సుబ్బగిరి శ్రీనివాసరావుకు చెందిన ఒక్కొక్క దిబ్బ ఈ ప్రమాదంలో పూర్తిగా కాలిపోయాయి. సుమారు లక్ష రూపాయల ఆస్తినష్టం సంభవించిందని బాధితులు తెలిపారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా ప్రాంతానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

పూలు,పండ్ల తోటల పెంపకానికి సబ్సిడీలు



నాదెండ్ల: పూలు, పండ్ల తోటల పెంపకానికి రైతులకు పూర్తిస్థాయిలో సబ్సిడీలు అందిస్తున్నామని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీడీ ఆకుల సుధాకర్ చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం, ఉద్యానవన శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వచ్చే ఖరీఫ్ నుంచి మండల పరిధిలో 200 ఎకరాల విస్తీర్ణంలో పండ్ల, పూల తోటల సాగు ప్రోత్సహించాలన్న లక్ష్యం ఉందన్నారు. పండ్ల తోటల్లో నిమ్మ, బత్తాయి, సపోట, సీతాఫలం, దానిమ్మ, నాటుజామ, యాపిల్‌బేర్ రేగు సాగుకు ప్రోత్సాహం ఉందన్నారు.కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి కిషోర్‌కుమార్, ఎంపీడీవో జాకీర్‌హుస్సేన్, ఏపీవో పుష్పరాజు, టీఏ రాజు ఉన్నారు.

వైఎస్సార్ సీపీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు



ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలుకుతున్న ప్రజలు



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): వైఎస్సార్ సీపీ హయాంలో వినుకొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. నూజెండ్ల మండలంలోని తలార్లపల్లి, దాట్లవారిపాలెం, మార్లెళ్లవారిపాలెం, గాంధీనగర్, తిమ్మాపురం, నూజెండ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు ఆయా గ్రామాల ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో వినుకొండ నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేశామో ప్రజలు గమనించాలన్నారు. నూజెండ్ల మండలంలో గుండ్లకమ్మ నదిపై రెండు బ్రిడ్జీల నిర్మాణం, ఐదు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలతో పాటు నాడు-నేడు నిధుల కింద పాఠశాలల అభివృద్ధి, గ్రామసచివాలయాల నిర్మాణంతో పాటు వందల కోట్ల సంక్షేమం పథకాల రూపంలో ప్రజలకు మేలు చేకూర్చినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో మండలాన్ని తనదైన శైలిలో అభివృద్ధి చేస్తామన్నారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న జీవీ ఆంజనేయులు అభివృద్ధి పనులను అడ్డుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, టీడీపీకి ఓటు వేస్తే ప్రజల ఆస్తులకు కూడా రక్షణ ఉండదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడంతో పాటు ఎలాంటి భయం లేకుండా వ్యాపారాలు చేసుకునేందుకు సహకరించామని, ముఖ్యమంత్రికి వస్తున్న ప్రజాదరణ చూసి ఒంటరిగా గెలిచే సత్తాలేక చంద్రబాబు, జనసేన, బీజేపీ పార్టీలతో అనైతిక పొత్తు పెట్టుకొని రాష్ట్ర ప్రజలను మోసగించేందుకు సిద్ధమయ్యారని, ఎవరు ఎన్ని కూటములు వచ్చినా విజయం మాదే అని అన్నారు. వినుకొండలో మరోసారి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నరసరావుపేట ఎంపీగా అనిల్‌కుమార్‌యాదవ్‌ను, ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఉనికిని కాపాడుకునేందుకే టీడీపీ దాడులు

- ఇనిమెళ్లలో వైఎస్సార్ సీపీ నాయకులపై జరిగిన దాడిని ఖండించిన ఎమ్మెల్యే అభ్యర్థి బ్రహ్మనాయుడు
- కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): చంద్రబాబు, లోకేష్ ఆదేశాల మేరకు గ్రామాల్లో అలజడులు సృష్టిస్తూ తమ ఉనికిని కాపాడుకునేందుకు బడుగు, బలహీన వర్గాలపై దాడులు చేస్తున్నారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్వగ్రామమైన ఇనిమెళ్లలో జీవీ ఆంజనేయులు నామినేషన్ సందర్భంగా తన అనుచరులు బీసీ నాయకులైన లక్ష్మీనారాయణ, వినోద్‌లపై విచక్షణ రహితంగా దాడులు చేసి ఇళ్లల్లోకి చొరబడి సామాన్లు కూడా ధ్వంసం చేశారని, బీసీ వర్గాలను భయభ్రాంతులకు గురి చేసి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. దెబ్బలు తగిలిన వారు గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారన్నారు. కేవలం వైఎస్సార్ సీపీ జెండాను ద్విచక్ర వాహనానికి కట్టుకొని నిలబడి ఉన్నవారిపై కావాలనే గొడవలు పెట్టుకొని దాడులు చేశారని అన్నారు.
వారి రాజకీయ స్వార్థం కోసం బలహీనులపై దాడులు చేయడం పరిపాటిగా మారిందన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంయమనం పాటించాలని తమ పార్టీ వారికి సూచించామని, అయినప్పటికీ కావాలనే రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తూ దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. టీడీపీ బెదిరింపులకు భయపడేది లేదని కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇంత జరుగుతున్నా పోలీసులు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు.
వ్యక్తిగత గొడవలను కూడా రాజకీయం కోసం ఉపయోగించుకుంటూ ఎన్నికల సమయంలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గోనుగుంట్ల వెంకట హనుమయ్య, శాకమూరి బుచ్చయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రజాసేవ కోసమే బరిలో నిలిచా

- వ్యాపారస్తుడిని కాను.. రాజకీయాన్ని వ్యాపారంగా మార్చను
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడు
- 17వ వార్డులో ఎన్నికల ప్రచారం



స్థానికులకు అభివాదం చేస్తున్న కావటి



ఎన్నికల ప్రచారంలో కావటి మనోహర్ నాయుడు



కరపత్రం ఆవిష్కరిస్తున్న కావటి

చిలకలూరిపేట: నియోజకవర్గ ప్రతిపక్షనేతలా వ్యాపారస్తుడిని కాను..రాజకీయాన్ని వ్యాపారంగా మార్చే ప్రశక్తే లేదని, కేవలం ప్రజాసేవ కోసమే అసెంబ్లీ అభ్యర్థిగా పోటీబరిలో నిలిచానని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని 17వ వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వార్డు పర్యటనకు వచ్చిన కావటిని పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. గంటాలమ్మ చెట్టు, చీరాల రోడ్డు, వెంకటరెడ్డినగర్, గవర్నమెంట్ ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. అవ్వాతాతలను ఆప్యాయంగా పరామర్శిస్తూ.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన నవరత్న సంక్షేమ పథకాలు వచ్చాయా అంటూ ఆరాతీస్తూ.. స్థానిక సమస్యల్ని తెలుసుకుంటూ కొనసాగించారు. అనంతరం కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ తాను ప్రతిపక్ష నేత ప్రత్తిపాటి పుల్లారావులా వ్యాపారస్తుడిని కానని, రాజకీయాన్ని వ్యాపారంగా మార్చే మనస్తత్వం కాదంటూ ఘాటుగా విమర్శించారు. చిలకలూరిపేట నియోజకవర్గంతో తనకు బంధుత్వం విడదీయరాని బంధం ఉందన్నారు. కాబట్టే ఇక్కడి ప్రజలకు సేవ చేయాలన్న ఏకైక లక్ష్యంతోనే అసెంబ్లీ బరిలో దిగినట్టు తెలిపారు. తాను టీడీపీ కూటమి బూటకపు వాగ్దానాలు చేయనని, చేయలనుకున్నదే చెపుతానన్నారు. మాట ఇవ్వక ముందుగానే ఆలోచించాలని.. ఇచ్చిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనైనా ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్న తనతల్లి చెప్పిన మాటకు కట్టుబడి నడుస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం జగనన్న ఆశ ఆశీస్సులతో ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని తెలిపారు. నియోజవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే సేవకుడిలా పని చేస్తానని చెప్పారు. చిలకలూరిపేట నియోజకవర్గాన్ని ప్రగతి పథాన నిలుపుతానని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమవుతుందని చెప్పారు. సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా పి అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ పుల్లగూర అనురాధ, పట్టణ వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొల్లెద్దు చిన్న, పార్టీ నాయకులు పుల్లగూర భరత్, ఊసా రమేష్, పొనుగుబాటి మోష, నిరంజన్, మాదాసు రవీంద్ర, శ్రీను, సాఫా సైదా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే కుమ్మర్ల సంక్షేమం సాధ్యం

చిలకలూరిపేట: జగనన్న పాలనలోనే కుమ్మర్ల సంక్షేమం సాధ్యమైందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో కుమ్మర, శాలివాహన కులస్తులకు జరిగిన మేలు గురించి ఆ సంఘ నాయకులు ముద్రించిన కరపత్రాన్ని సంఘ నాయకులతో కలిసి పట్టణంలోని బ్యాంకు కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మనోహర్ నాయుడు మాట్లాడుతూ గతంలో కుమ్మర్ల ఆర్థికాభివృద్ధికి నాటి ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి ఫెడరేషన్ ఏర్పాటు చేసి రూ. 10 కోట్ల నిధులు కేటాయించారని చెప్పారు. జగనన్న పాలనలో కుమ్మర కుల వృత్తిదారులకు వైఎస్సార్ ఆసరా ద్వారా రూ. 10 వేల చొప్పున నాలుగు సంవత్సరాలకు సంబంధించి రూ. 50 కోట్లు సహాయం అందించారని చెప్పారు. కుమ్మర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక చైర్మన్‌తో పాటు ప్రతి జిల్లా నుంచి కార్పొరేషన్ డైరెక్టర్లుగా అవకాశం కల్పించారని తెలిపారు. కుమ్మర్లకు సామాజిక గుర్తింపు కల్పిస్తు తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆత్మకూరి మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇవే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ యార్డు చైర్మన్లు, డైరెక్టర్లుగా, జెడ్పీటీసీ సభ్యులుగా, మున్సిపల్ చైర్మన్లు, సర్పంచులుగా ఎన్నో అవకాశాలు కల్పించారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్సీ అవకాశాలు కల్పిస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏపీ కుమ్మర యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపల్లి లలిత్ ప్రజాపతి, కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షుడు కొండవీటి ఆంజనేయులు, కుమ్మర సంఘ నాయకులు నిడమానూరు హనుమంతరావు, ప్రత్తిపాటి నాగరాజు, వేజెండ్ల సాంబశివరావు, నిడమానూరు మాధవ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ముతుకుమల్లిలో ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టరు పాలుబోయిన అనిల్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని మతుకుమల్లి గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కుటుంబ సభ్యులు విస్తృతస్థాయిలో ప్రచారం గురువారం నిర్వహించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో అందజేశారు. ఇరువురినీ అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లా స్వప్న, మణికుమారి, గంగాధర్, మండల కన్వీనర్ భీమని అంకారావు, సర్పంచ్ యలగాల బసవయ్య, సొసైటీ డైరెక్టరు మద్దికుంట ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ నాయకులు పార్టీ కొండారు కోటయ్య, మాజీ సర్పంచ్ చింతల వెంకటేశ్వర్లు, ముంద్రు జీవా ప్రసాదు, జనార్ధన్, తిరుమలశెట్టి లక్ష్మయ్య, రాజావరపు ఏడుకొండలు పాల్గొన్నారు..

చినకంచర్లలో నకిలీ సాధువుల పట్టివేత

- దుష్టశక్తులు ఉన్నాయంటూ మహిళల నుంచి ఆభరణాలు చోరీ
- వెంబడించి పట్టుకున్న యువత

శావల్యాపురం: మోసపూరిత మాటలు చెప్పి బంగారు ఆభరణాలు అపహరించిన సంఘటన మండలంలోని చినకంచర్లలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బచ్చల కూరపాటి నాగలక్ష్మి, అలేఖ్యలకు చెందిన నివాస గృహాలకు ఇద్దరు సాధువులు వచ్చారు. ఈ క్రమంలో మీఇంటిలో దుష్టశక్తులు ఉన్నాయని చెప్పి రూ. 5 వేలు నగదు ఇస్తే మా శక్తులు ద్వారా తరమికొడతామని మాయమాటలు చెప్పారు. అయితే తమ దగ్గర డబ్బులు లేవని, చెవిదిద్దులు ఉన్నాయని ఇద్దరూ చెప్పి పూజలు చేస్తామని ఇద్దరు ఇంటిలోకి వెళ్లి రావాలి అంటూ చెప్పారు. దీంతో సాధువులు చెప్పిన మాటలు విని ఇంటిలో వెళ్లగా ఇదే అదునుగా భావించిన సాధువులు ఉడాయించారు. ఉదయం సమయంలో జరిగిన సంఘటనపై బాధితులు కేకలు వేయగా గ్రామంలోని యువకులు బైకులపై వెంబడించారు. ఈక్రమంలో శానంపూడి గ్రామంలో పట్టుకొని పోలీసులకు సమాచారం ఇవ్వగా సత్వరమే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సాధువులు గంది అంజి, మరోకరు తిరుపతిరావులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చదువుతోనే జీవితాల్లో వెలుగులు

శావల్యాపురం: విద్య ద్వారానే సమాజంలో పేదల జీవితాల్లో వెలుగు నిండుతుందని కృష్ణా, గుంటూరు,జిల్లాల గ్రాడ్యుయేషన్ నియోజకవర్గ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్షణరావు అన్నారు. బుధవారం రాత్రి మండల కేంద్రంలోని శ్రీరామా పబ్లిక్ స్కూలు 24వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ పాఠ్యాంశాలతో పాటు మానవత విలువలు జోడించి విద్యనందించాలన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులు, విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కె.వి.ఆర్. మోహన్ చందు, అప్పరాజు నాగేశ్వరరావు, విజయ్ కుమార్, చలపతిరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఈపూరు మండలం ముప్పాళ్ల గ్రామ తెలుగుదేశం పార్టీకి చెందిన సూరె మురళీకృష్ణ వైఎస్సార్ సీపీలో చేరగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరింత సంక్షేమం అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి భారీగా వలసలు

చిలకలూరిపేట: డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలకు కల్పించిన నాలుగు శాతం రిజర్వేషన్లు కాపాడగలిగేది సీఎం వైఎస్ జగన్ మాత్రమేనని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. పట్టణంలోని 7,11 వార్డులకు చెందిన టీడీపీ ముస్లిం యువకులు భారీగా వైఎస్సార్ సీపీలో గురువారం చేరారు. వారికి కావటి మనోహర్ నాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సామాజికంగా, ఆర్థికంగా ముస్లింలు తీవ్రమైన వెనుకబాటుతనానికి గురై ఉన్న విషయాన్ని గుర్తించి మాత్రమే సంబంధిత వర్గాలకు రిజర్వేషన్లు కల్పించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని 11 వార్డుకు చెందిన టీడీపీ ముస్లిం యువత ఆపార్టీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరారు. వేలూరు రోడ్డు అబ్బాస్ నగర్‌లోని ఆర్క్ వెల్డింగ్‌వర్క్స్ యజమాని షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో 100 మంది యువకులు ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు సమక్షంలో చేరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, పార్టీ పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ బాజి, ఉపాధ్యక్షుడు ఖాజావలి, పార్టీ నాయకులు సయ్యద్ బషీర్ మేస్త్రి, వేటపాలెం సుభాని, సయ్యద్ జమీర్, లింకన్, హమాద్, బాజీ, అహ్మద్, అక్కిరెడ్డి తదితరులు ఉన్నారు.

కుమ్మర కాలనీలో 150 మంది చేరిక

పట్టణంలోని కుమ్మరకాలనీకు చెందిన వెల్డింగ్ షాప్ యజమాని, టీడీపీ నాయకుడు ఆర్కే రహీం ఆధ్వర్యంలో ఆ పార్టీని వీడి 150 మంది యువకులు వైఎస్సార్ సీపీ జండా నీడకు వచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై పార్టీలోకి సమిష్టిగా చేరినట్లు యువకులు తెలిపారు. వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు యువకులు పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, మైనార్టీ అధ్యక్షులు షేక్ బాజీ, ఉపాధ్యక్షులు ఖాజావలి, బషీర్ మేస్త్రి, వేటపాలెం సుభాని, కరీముల్లా, ఫరీద్, నాయకులు,ముస్లిం పెద్దలు, యువత పాల్గొన్నారు.

కూటమి నేతల మధ్యన ఇమడలేక...

చిలకలూరిపేట: కూటమి నేతలు చెబుతున్న బూటకపు మాటలు నమ్మలేక..కుహన రాజకీయాల్లో ఇమడలేకనే ఆపార్టీ నుంచి వైఎస్సార్ సీపీలో వచ్చి చేరుతున్నట్లు పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. యడ్లపాడు మండలంలోని కొత్తపాలెం (పుట్టకోట) గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి గురువారం చేరారు. పట్టణంలోని బ్యాంక్‌కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయంలో కొత్తపాలెం గ్రామం టీడీపీకి చెందిన నాయకులు కాకర్లపూడి అంకారావు, మాధవరావు, శ్రీనివాసరావు, పెద్దశ్రీను, చిన్న అంకారావు, మొలమంటి రవి, వడ్డూరి ఉమామహేశ్వరరావు, సీహెచ్ లక్ష్మీనారాయణ, కొండేబోయిన బాలరాజు, పిట్టల నాగరాజు, మద్దిబోయిన వెంకటేష్ వైఎస్సార్‌సీపీలో చేరారు.



11వ వార్డు నుంచి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న కావటి



ఏడోవార్డు నుంచి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న మనోహర్ నాయుడు



పార్టీలో చేరిన వారికి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న కావటి మనోహర్ నాయుడు

క్లుప్తంగా

ఘనంగా నల్లంత ఆంజనేయ స్వామి తిరునాళ్ల



రొంపిచర్ల: మండలంలోని మాచవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నల్లంత ఆంజనేయస్వామి 42 వార్షికోత్సవ తిరునాళ్ల వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు వందలాది మంది ఉదయం నుండే ఆలయానికి చేరుకొని ప్రదక్షిణలు నిర్వహించి ప్రాంగణంలో పొంగళ్లు చేశారు. స్వామి వారికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. రైతులు తమ పశు సంపదైన ఆవులు, మేకలు, పాడి గేదెలు, అరకటెద్దులను దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. దేవాలయంలో హరేరామ హరేకృష్ణ, కృష్ణకృష్ణ హరేహరే భజనా కార్యక్రమాలు నిర్వహించారు. తిరునాళ్లలో రొంపిచర్ల పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



నరసరావుపేట రూరల్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజలు సహకరించాలని రూరల్ సీఐ మల్లికార్జున తెలిపారు. మండలంలోని కేఎం అగ్రహారంలో గురువారం ఎన్నికలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ హింసకు తావులేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేవిధంగా పోలీసు శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు.
ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి ఘటనలు జరిగినా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐలు రోశయ్య, బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతోనే జీవితాల్లో వెలుగులు

శావల్యాపురం: విద్య ద్వారానే సమాజంలో పేదల జీవితాల్లో వెలుగు నిండుతుందని కృష్ణా, గుంటూరు,జిల్లాల గ్రాడ్యుయేషన్ నియోజకవర్గ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. బుధవారం రాత్రి మండల కేంద్రంలోని శ్రీరామా పబ్లిక్ స్కూలు 24వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ పాఠ్యాంశాలతో పాటు మానవత విలువలు జోడించి విద్యనందించాలన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులు, విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కె.వి.ఆర్. మోహన్ చందు, అప్పరాజు నాగేశ్వరరావు, విజయ్ కుమార్, చలపతిరావు పాల్గొన్నారు.

రెండురోజులపాటు రైల్వే గేటు మూసివేత

నాదెండ్ల: సాతులూరు వద్ద ఉన్న రైల్వే గేటును అధికారులు ఈనెల 26, 27 తేదీల్లో మూసి వేయనున్నట్లు నల్లపాడు రైల్వే సీనియర్ ఇంజనీర్ నాదెండ్ల తహసీల్దార్ కార్యాలయానికి సమాచారమిచ్చారు. మరమ్మతుల్లో భాగంగా గేటును రెండురోజుల పాటూ తాత్కాలికంగా మూసి వేయనున్నందున ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

వాహనం ఢీకొని యువకుడి మృతి

యడ్లపాడు: గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృత్యువాత పడిన సంఘటన 16వ నంబర్ జాతీయ రహదారిపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యడ్లపాడు హైవే పక్కనే ఉన్న ఆయిల్ మిల్లు సమీపంలో బుధవారం రాత్రి ఓ యువకుడు రహదారి దాటుతుండగా గుంటూరు వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొంది. వాహనం వేగంగా ఢీకొనడంతో యువకుడు సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. అదే సమయంలో హైవేపై పలు వాహనాలు రావడం, మృతునిపై నుంచి వెళ్లడంతో అనావాళ్లు సైతం గుర్తు పట్టలేని విధంగా యువకుడి తల, మొండెం పూర్తిగా ఛిద్రమయ్యాయి. యువకుడికి సుమారు 35 ఏళ్ల వయస్సు ఉండోచ్చని, నీలిరంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. ఆచూకీ తెలిసిన వారు యడ్లపాడు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

వలంటీర్లతో పింఛన్లు అందాలంటే సీఎం జగన్ కావాలి

- 24వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి
- ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్
- గుర్రాల బండిపై అభ్యర్థులను ఊరేగించిన వార్డు ప్రజలు, నాయకులు



కరపత్రాలను అందజేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిని రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుంటే వలంటీర్ల ద్వారా ప్రతినెలా ఒకటో తేదీన సామాజిక భద్రతా పింఛన్లు అందజేయటం జరుగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం పట్టణంలోని 24వ వార్డు ప్రశాంతినగర్ ఎంప్లాయిస్ కాలనీలో పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పి.అనీల్ కుమార్ యాదవ్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. వారిద్దరినీ వార్డు నాయకులు గుర్రాల బండిపై ఊరేగింపుగా వార్డులోకి తీసుకెళ్లారు. ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి వేరే ప్రదేశంలో జరిగే ప్రచారానికి ఎంపీ అభ్యర్థి వెళ్లగా ఎమ్మెల్యే అభ్యర్థి గోపిరెడ్డి ప్రచారాన్ని కొనసాగించారు. ఇంటింటికీ తిరుగుతూ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఓ చోట ఇస్త్రీ బండి వద్ద తాను కూడా ఇస్త్రీ చేసి దాని యజమానిని ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లు అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. ఒక్కనెల పింఛన్లు ఆగిపోవటంతో నెలకొన్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని మళ్లీ వారే ఆ వ్యవస్థను కొనసాగిస్తామని, జీతాలు పెంచుతామని ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిని ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు. వార్డులోని ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, వలంటీర్ల వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు చేరుతున్నాయన్నారు. సీఎం జగన్‌కు ఓటేసి రుణం తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతో ఓటర్లు ఉన్నారన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు గెలవబోతున్నారని, వారిని ఓడించాలంటే తామందరమూ ఇంకా కష్టపడాలని టీడీపీ అభ్యర్థి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఓ ఇంటర్వ్యూలో చెప్పారన్నారు. సీఎం జగన్ నేరుగా ప్రజలతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని డీబీటీ ద్వారా నిధులు అందజేస్తున్నారన్నారు. తాము నామినేషన్ వేసే కార్యక్రమానికి 35 వేలు నుంచి 40 వేలమంది వచ్చారని, వార్ వన్ సైడు అనే విషయం అర్థమైందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.సుజాతాపాల్, వార్డు నాయకులు సానికొమ్ము సుబ్బారెడ్డి, పూనూరి కోటిరెడ్డి, మాజీ కౌన్సిలర్ శివరాత్రి మస్తాన్‌రావు, మారూరి శివారెడ్డి, పాలిమేర వెంకట రెడ్డి, ఎనుముల శ్రీను, కుంకలగుంట శ్రీను, పరగటి చర్ల శ్రీను, బండి సుబ్బారావు, శివలీల, బాదుగున్నల శ్రీనివాసరావు, జెస్సికా, కార్యకర్తలు పాల్గొన్నారు.



గుర్రాల బండిపై వస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అనిల్, డాక్టర్ గోపిరెడ్డి



తరలివచ్చిన కార్యకర్తలు



ఇస్త్రీ చేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి

అభివృద్ధి సంక్షేమ ప్రదాతను మళ్లీ సీఎం చేసుకుందాం

20వ వార్డు ఎన్నికల ప్రచారంలో డాక్టర్ సుష్మితారెడ్డి



ఎన్నికల ప్రచారంలో వార్డు ప్రజలకు కరపత్రాలను అందజేస్తున్న డాక్టర్ సుష్మితారెడ్డి

నరసరావుపేట: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తూ సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి డాక్టర్ సుష్మితారెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులైన డాక్టర్ పి.అనీల్‌కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డిల విజయాన్ని కోరుతూ గురువారం సాయంత్రం పట్టణంలోని 20వ వార్డులో పర్యటించారు. ప్రచారానికి వచ్చిన ఆమెకు మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు.
ఇంటింటికీ తిరుగుతూ గత ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమం గురించి వివరించే కరపత్రాలను ప్రతి ఒక్కరికీ అందజేశారు. ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ చైర్‌పర్సన్ కుంచాల రోశమ్మ, మార్కెట్ యార్డు కమిటీ సభ్యురాలు, మాజీ కౌన్సిలర్ బత్తుల లక్ష్మీపద్మలత, నాయకులు డాక్టర్ ఓరుగుంటి శేషిరెడ్డి, చల్లా హనుమంతరావు, వల్లపు సుబ్బమ్మ, ఎన్.కిషోర్, వల్లపు శ్రీనివాసరావు, డి.సుబ్బారావు, వేలమూరి రామకృష్ణారెడ్డి, దేవరపల్లి అంజిరెడ్డి పాల్గొన్నారు.

వేర్వేరు గ్రామాల్లో ప్రచార రథాలు పరుగులు



ఎల్ఈడీ రథం ద్వారా ప్రచారం

రొంపిచర్ల: సార్వత్రిక ఎన్నికల నామినేషన్‌ల గడువు ముగియడంతో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్‌లు ప్రచారంలో దూసుకుపోతున్నారు. తాను ప్రత్యక్షంగా ప్రచారంలో పాల్గొనడంతో పాటు ఆటోలు, ఎల్ఈడీ రథాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిననాటి నుంచి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. ఎల్ఈడీ ప్రచార రథంలో ఆయా గ్రామాల్లో ప్రభుత్వం చేసిన, చేపట్టిన అభివృద్ధిపై ఆయా గ్రామస్తులు ఇచ్చిన వాయిస్‌లనే ఎల్ఈడీ రథాల్లో ప్రచారంగా ఉపయోగిస్తున్నారు. ఒక్కో గ్రామంలో చేసిన అభివృద్ధితో పాటు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను కూడా అంకెలతో సహా వివరిస్తున్నారు. లబ్ధిదారులు పొందిన లబ్ధి, అలాగే ఆ పథకం వల్ల వారికి అదనంగా వనగూరిన ఆదాయం, సౌకర్యాలు తెలియజేస్తున్నారు. మధ్య మధ్యలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగాలను ప్లే చేస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధిపై, జగన్‌మోహన్ రెడ్డి పాలనపై, ఆయన చేసిన వాగ్దానాలు సంబంధించిన గేయాలను కూడా మధ్య మధ్యలో ప్లే చేస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.

వైఎస్సార్ సీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధం

18వ వార్డు ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ డాక్టర్ల వింగ్ ప్రతినిధులు



18వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న డాక్టర్లు, నాయకులు

నరసరావుపేట: వైఎస్సార్ సీపీ తరపున నరసరావుపేట పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనీల్‌కుమార్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్ సీపీ డాక్టర్ల వింగ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం 18వ వార్డు అరండల్‌పేటలో డాక్టర్లు పాలూరి శ్రీనివాసరెడ్డి, పేరం రాజనంద రెడ్డి, నవ్వులూరి శ్రీకాంత రెడ్డి, వంశీనాథ రెడ్డి, నాయకులు జమ్ముల రాధాకృష్ణ, నవ్వులూరి అంజిరెడ్డి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రజల నుంచి స్పందన చాలా బాగుందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లుగా చేసిన సంక్షేమం, అభివృద్ధి ప్రతి కుటుంబానికి అందాయన్నారు. దీంతో వారందరూ సంతోషంగా ఉన్నారన్నారు.

జగనన్న ప్రభంజనంలో కూటమి కొట్టుకుపోతుంది

- వైఎస్సార్‌సీపీ మానిఫెస్టోపై ప్రజలకు అచంచల విశ్వాసం
- చరిత్రలో జరగని విధంగా నామినేషన్ల కార్యక్రమం
- హాజరైన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు
- విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి



పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభంజనంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి కొట్టుకుపోవటం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాయలసీమలోనే గాకుండా ఉత్తరాంధ్రలో సైతం ఆయన ప్రభంజనం కన్పిస్తుందన్నారు. దీనివల్ల జిల్లాలోని పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఏర్పడిన దగ్గర నుంచి వైఎస్సార్ సీపీ గ్రాఫ్ పెరిగిందన్నారు. ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి వైపే ఉన్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావటం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రజలు మానిఫెస్టో కోసం ఎదురు చూస్తున్నారని, గతంలో ఇచ్చిన మానిఫెస్టోలోని అంశాలను నెరవేర్చినందున ప్రజలకు సీఎం జగన్‌పై ఒక నమ్మకం ఏర్పడిందన్నారు. ఈనెల 26 శుక్రవారం మానిఫెస్టో విడుదల కానుందన్నారు. స్థానిక టీడీపీ అభ్యర్థి డాక్టర్ అరవిందబాబు పదేపదే అబద్ధాలే చెబుతూ పాడిందే పాటలాగా నిందలు వేస్తున్నాడన్నారు. ఇప్పటికే అతనికి లీగల్ నోటీసులు, పరువు నష్టం దావా వేశానని చెప్పారు. అబద్ధాలు, చావుకబుర్లు వదల్లేదన్నారు. అందరికీ తాడేపల్లిలో బీఫామ్ ఇస్తే అరవింద బాబు శ్రీకాకుళం వెళ్లి తీసుకున్నాడన్నారు. ఇది కూడా సానుభూతికి ఉపయోగించుకుంటున్నాడన్నారు. తమ పార్టీ తరఫున ప్రచారం విస్తృతంగా చేస్తున్నామని, రోజూ రెండు, మూడు వార్డులు కవర్ చేస్తూ వచ్చే 17 రోజులూ అందరమూ కలిసి పనిచేసి నియోజకవర్గంలో విజయం సాధిస్తామన్నారు. తప్పకుండా తాను హ్యాట్రిక్ విజయం సాధిస్తానని చెప్పారు. ఓటర్లను కలుసుకోవటమే ధ్యేయంగా తమ పార్టీకి చెందిన వారందరమూ నిరంతరం కృషిచేస్తామని పేర్కొన్నారు.
నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా తమ నామినేషన్ల కార్యక్రమం జరిగిందన్నారు. మండటెండలో వడగాల్పులను సైతం లెక్కచేయకుండా వైఎస్సార్ సీపీ శ్రేణులు తమ సొంత కార్యక్రమంలాగా భావిస్తూ విజయవంతం చేశారన్నారు. దీనికి హాజరై జయప్రదం చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. పట్టణ కన్వీనర్ ఎస్.ఏ.హనీఫ్ పాల్గొన్నారు.

నేడు మూడు గ్రామాల్లో కావటి పర్యటన

నాదెండ్ల: వైఎస్సార్ సీపీ అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు శుక్రవారం నాదెండ్ల మండలంలోని మూడుగ్రామాల్లో పర్యటించనున్నట్లుమండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి చెప్పారు. సాయంత్రం 5 గంటలకు ఎండుగుంపాలెం, 7.30 గంటలకు రాజుగారిపాలెం, 9 గంటలకు బుక్కాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు.

నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

నాదెండ్ల: ఈ నెల 27న పాలిసెట్ ఎంట్రెన్స్ పరీక్షలకు ఆరు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు చిలకలూరిపేట పాలిటెక్నిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.డేవిడ్‌రాజు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం సీఆర్ కళాశాలను సందర్శించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ జరిగే పరీక్షకు ఆరు కేంద్రాల్లో 2049 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు చెప్పారు. గణపవరం చుండి రంగనాయకులు డిగ్రీ కళాశాలలో 400, ఏఎంజీ జూనియర్ కళాశాలలో 400, శారదా ఉన్నత పాఠశాలలో 350, ఛార్లెస్ కాన్వెంట్‌లో 350, జీఆర్ జూనియర్ కాలేజ్‌లో 286, మోడరన్ గ్రీన్‌వ్యాలీలో 263 మంది పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఆన్‌లైన్‌లో హాల్‌టిక్కెట్ డౌన్‌లోడ్ చేసుకునిరావాలని సూచించారు. ఉదయం 9.45 గంటలకే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించటం జరుగుతుందన్నారు. 11 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదన్నారు.

ముగిసిన నామినేషన్ల పర్వం

వినుకొండ(నూజెండ్ల): సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఘట్టం గురువారంతో ముగిసింది. వినుకొండ -99 నియోజకవర్గం నుంచి 24 మంది అభ్యర్థులు 39 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి వరదా సుబ్బారావు తెలిపారు. వారిలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు, టీడీపీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు ఒక్కొక్కరు 4 సెట్ల నామినేషన్లు వేశారు. 9 మంది స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు ఆయన తెలిపారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

యడ్లపాడు: బాలిక అదృశ్యంపై యడ్లపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేసవి సెలవుల నిమిత్తం తాడేపల్లికి చెందిన బాలిక (17) మండలంలోని బోయపాలెం గ్రామంలోని బంధు వుల ఇంటికి ఇటీవల వచ్చింది. ఈనెల 18వ తేదీన బాలిక కనిపించకుండా పోవడంతో బాలిక కుటుంబ సభ్యులు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ జె.శామ్యూల్ రాజీవ్‌కుమార్ కేసు నమోదు చేశారు.

టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో 30 కుటుంబాలు చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి, డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి

నరసరావుపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమపథకాలకు ఆకర్షితులై 19వ వార్డులో 30 కుటుంబాలకు చెందిన మహిళలు, యువతీ యువకులు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం రాత్రి సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి గృహంలో పార్టీలో చేరిన మహిళలకు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తమ వంతు కృషిచేస్తామని మహిళలు పేర్కొన్నారు. కార్యక్రమంలో రొంపిచర్ల జెడ్పీటీసీ సభ్యుడు పిల్లి ఓబులురెడ్డి, డాక్టర్ గజ్జల బార్గవరెడ్డి, వేముల శివ, బత్తుల చంద్రశేఖర్, కుంచాల వెంకటేశ్వరరావు, దొడ్డా బ్రహ్మారెడ్డి, పాలిమేర వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అందుబాటులో ఉండేది వైఎస్సార్ సీపీ అభ్యర్థులే



27వ వార్డు శివునిబొమ్మ సెంటర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ డాక్టర్లు

- వారికే ఓటువేసి గెలిపించండి
- 27వ వార్డు ఓటర్లను కోరిన వైఎస్సార్‌సీపీ డాక్టర్ల బృందం

నరసరావుపేట: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటే వైఎస్సార్ సీపీ పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డిలను గెలిపించాలని వైఎస్సార్ సీపీ డాక్టర్ సెల్ బృంద సభ్యులు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం పట్టణంలోని 27వ వార్డులో స్థానిక వార్డు నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ వివరాలను తెలియచేసే కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. నియోజకవర్గం మొత్తంపై సుమారుగా రూ.2.270 కోట్ల అభివృద్ధి, సంక్షేమం జరిగిందన్నారు. ఏ సమస్య ఎదురైనా వెంటనే స్పందించే గుణం వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఉందన్నారు. మీ అమూలమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో మాజీ కౌన్సిలర్ గోగుల శంకరమ్మ, డాక్టర్లు పాలూరి శ్రీనివాస్ రెడ్డి, మేకల చంద్రకిరణ్ రెడ్డి, కామినేని శ్రీనివాస్‌రెడ్డి, సూర్య ప్రదీప్ కుమార్‌రెడ్డి, డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, పొన్నపాటి కొండారెడ్డి, దుద్దుకుంట సుధాకర్ రెడ్డి, రహీంతుల్లా, వార్డు ఇన్‌చార్జి కాకుమాను కోటిరెడ్డి, న్యాయవాది కట్టా నారపరెడ్డి, కంజుల రామకోటిరెడ్డి, ఆర్యవైశ్య ప్రముఖులు కేపీ రంగారావు, పాల్గొన్నారు.

కార్మిక పోరాటాలను బలోపేతం చేయండి

ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి



ఎన్‌జీవో హోం ప్రాంగణంలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు


నరసరావుపేట: గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి బి.కొండారెడ్డి మండిపడ్డారు. గురువారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్‌జీవో హోంలో మేడే కరపత్రాల ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులను దోపిడీ పీడనలకు గురిచేస్తున్న కార్పొరేట్ సంస్థలు సంఘటితమై కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చాయన్నారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో ఈ దేశాన్ని కషాయ మయం చేస్తున్న మోడీ ప్రభుత్వం ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారు. ఈ మధ్య ఆదివాసీలను అంతం చేసేందుకు సాయుధ పోలీసు బలగాలను రంగంలోకి దింపి 79 మంది అమాయక ఆదివాసీ ప్రజలను దారుణంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. చికాగో అమరుల త్యాగాల స్ఫూర్తితో కార్మిక పోరాటాలను బలోపేతం చేస్తూ ముందుకు వెళుతున్న ప్రగతిశీల కార్మిక సమాఖ్య మేడే ఒకటవ తేదీ నుంచి ఐదవ తేదీ కార్ల్ మార్క్స్ జయంతి వరకు ఊరూరా నిర్వహించే మేడే కార్యక్రమాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కరపత్రాల ఆవిష్కరణలో ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కమిటీ సభ్యులు కంబాల ఏడుకొండలు, దేవదానం, సాల్మన్‌రాజు, చైతన్య గ్యాస్ వర్కర్స్ యూనియన్ నాయకులు దాసరి శ్రీనివాసరావు, బంగారు బాబు, కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపూడి చిన్నప్రసాద్, సహాయ కార్యదర్శి జక్కా బ్రహ్మయ్య, స్వరూప్, అశ్విని, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిలార్, ఎంసీపీఐ రెడ్ బాషా పాల్గొన్నారు.

చినకంచర్లలో నకిలీ సాధువుల పట్టివేత

- దుష్టశక్తులు ఉన్నాయంటూ మహిళల నుంచి ఆభరణాలు చోరీ
- వెంబడించి పట్టుకున్న యువత

శావల్యాపురం: మోసపూరిత మాటలు చెప్పి బంగారు ఆభరణాలు అపహరించిన సంఘటన మండలంలోని చినకంచర్లలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బచ్చల కూరపాటి నాగలక్ష్మి, అలేఖ్యలకు చెందిన నివాస గృహాలకు ఇద్దరు సాధువులు వచ్చారు. ఈ క్రమంలో మీఇంటిలో దుష్టశక్తులు ఉన్నాయని చెప్పి రూ. 5 వేలు నగదు ఇస్తే మా శక్తులు ద్వారా తరమికొడతామని మాయమాటలు చెప్పారు. అయితే తమ దగ్గర డబ్బులు లేవని, చెవిదిద్దులు ఉన్నాయని ఇద్దరూ చెప్పి పూజలు చేస్తామని ఇద్దరు ఇంటిలోకి వెళ్లి రావాలి అంటూ చెప్పారు. దీంతో సాధువులు చెప్పిన మాటలు విని ఇంటిలో వెళ్లగా ఇదే అదునుగా భావించిన సాధువులు ఉడాయించారు. ఉదయం సమయంలో జరిగిన సంఘటనపై బాధితులు కేకలు వేయగా గ్రామంలోని యువకులు బైకులపై వెంబడించారు. ఈక్రమంలో శానంపూడి గ్రామంలో పట్టుకొని పోలీసులకు సమాచారం ఇవ్వగా సత్వరమే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సాధువులు గంది అంజి, మరోకరు తిరుపతిరావులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముతుకుమల్లిలో ఎన్నికల ప్రచారం



శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టరు పాలుబోయిన అనిల్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని మతుకుమల్లి గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కుటుంబ సభ్యులు విస్తృతస్థాయిలో ప్రచారం గురువారం నిర్వహించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో అందజేశారు. ఇరువురినీ అఖండ మోజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లా స్వప్న, మణికుమారి, గంగాధర్, మండల కన్వీనర్ భీమని అంకారావు, సర్పంచ్ యలగాల బసవయ్య, సొసైటీ డైరెక్టరు మద్దికుంట ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ నాయకులు పార్టీ కొండారు కోటయ్య, మాజీ సర్పంచ్ చింతల వెంకటేశ్వర్లు, ముంద్రు జీవా ప్రసాదు, జనార్థన్, తిరుమలశెట్టి లక్షయ్య, రాజావరపు ఏడుకొండలు పాల్గొన్నారు..